@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
COMPLIMENTARY COPY
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | బుధవారం 03, జనవరి 2024 | పేజీలు: 04

# జర్నలిజంలో ఉంటూ.. కార్యక్రమాలు చేస్తూ..

- సీనియర్ జర్నలిస్టును పలువురు ప్రశంసల జల్లు..
- సీనియర్ రిపోర్టర్ లక్ష్మీనారాయణ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ఉమ్మడి మహబూబ్‌గర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారగొండ వెంకటేష్ జనవరి 2:

గత 30 సంవత్సరాలుగా జర్నలిజం వృత్తినే నమ్ముకుని ముందుకు వెళుతూ, తనకు తోచిన విధంగా అప్పుడప్పుడు ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ గద్వాల నియోజకవర్గం ప్రజల మండలాలు పొందుతూ ముందుకు వెళుతున్న ఆంధ్రప్రభ రిపోర్టర్ లక్ష్మీనారాయణ ను పలువురు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ రిపోర్టర్ మల్దకల్ మండలం ఆంధ్రప్రభ దామా లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా మంగళవారం లక్ష్మీనారాయణ సతీమణి కవిత ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గద్వాల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు ఈ అన్నదాన కార్యక్రమంలో రెండు వందల మందికి పైగా పాల్గొన్నారు. హాస్పిటల్లో ఉన్న రోగులకు అదేవిధంగా వారి బంధువులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రభ రిపోర్టర్ లక్ష్మీనారాయణ 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని 50 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆయన మిత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు లక్ష్మీనారాయణ మిత్రులు పురేందర్ ఈవో, రాజారెడ్డి, వీరేష్, చంద్రశేఖర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు తెలిపారు. ఈ





కార్యక్రమంలో నందు, నందిని, రాజారెడ్డి ముకుందరావు వెంకటేష్, ట్రస్టు నిర్వాహకులు బాలాజీ, పుల్లయ్య గౌడ్, విజయలక్ష్మి, మరిడి శ్రీకాంత్, వెంకటరమణ, కిషోర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అడ్డాలపై డబ్బుల రాజకీయం

- విషయం వెలుగులోకి రావడంతో డబ్బులు తిరిగి ఇచ్చేసిన మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్..
- మునిసిపాలిటీ ప్రతిష్టపై మాయని మచ్చ..

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) -జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి జనవరి 2:

**వనపర్తిలో అడ్డాల ఏర్పాటుకు** మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ఆధ్వర్యంలో డబ్బు రాజకీయానికి తెరలేపారు. అక్రమ లే-అవుట్లు, అనుమతి లేని భవనాలనే కాదు పొట్టకూటి కోసం ఏళ్ల తరబడి రోడ్డుపై ఓ పక్కన అడ్డాను నమ్ముకుని జీవనం సాగించే వారి పరిస్థితి దయనీయంగా మారింది. మునిసిపాలిటీలో లంచావతారం పెరిగిపోతుండడంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకుల చొరవతో బిఆర్ఎస్ నాయకుల అవినీతికి జిల్లా కేంద్రంలో ప్రజల సమక్షంలో అడ్డుకట్టపడింది. రోడ్ల విస్తరణలో అడ్డాలు కోల్పోయిన వారికి డబ్బాలు వేయిస్తామని గతంలో మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చుకునేందుకు అడ్డాలపై జీవనం సాగించే ప్రజలు ఈ గత 9 నెలలుగా చైర్మన్ గట్టు యాదవ్ ను కలుస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే విపరీత డిమాండ్ ఉన్న రాజీవ్ చౌక్ లో మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లేదా డబ్బాలు ఏర్పాటు చేస్తే లక్షల్లో ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెళ్లితే వేలంలో పాల్గొన్న వారికే పక్కాగా నిర్మించే డబ్బాలు ఇవ్వాల్సి వస్తుందని చైర్మన్ గట్టు యాదవ్ బాధితులతో ఆయా సందర్భాల్లో ఉటంకిస్తూ వచ్చారు. దీనిని లోతుగా గుర్తించిన అడ్డాదారులు ముందు జాగ్రత్త చర్యగా తమ అడ్డాలు తమకే పదిలంగా ఉండేలా చూడాలని 9 నెలల క్రితం ఒక్కొక్కరు 50 వేల వరకు ఇచ్చినట్లు బాధితుల మిగతా 2లో..

# 76 కిలో మీటర్లు 5 సెక్టార్లు



## మెట్రో విస్తరణపై ప్రభుత్వం ప్రతిపాధనలు..

- మెట్రో విస్తరణపై సిఎం రేవంత్ సమీక్ష
- మొత్తం ఐదు సెక్టార్లలో అబివృద్ధికి ప్రణాళిక
- మెట్రో ఫేజ్-2 అధ్యయనంపై త్వరగా రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశం






హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-జనవరి2:

**మెట్రో రైల్వేపై తెలంగాణ** సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మెట్రో లైన్ పొడిగింపు, ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సీఎం చర్చించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మెట్రో మార్గం ప్రణాళికలపై అధికారులు ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎయిర్‌పోర్టుకు మెట్రోను రద్దు చేయటం లేదని మిగతా 2లో..

# కాంగ్రెస్‌తోనే పయనం

వివరాలు 02లో..



నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU




# సిఎం రేవంత్‌తో నీతి అయోగ్ చైర్మన్ భేటీ

- రాష్ట్ర ప్రభుత్వంతో కలసి పనిచేస్తామని హామీ..
- నిధుల విడుదల.. అభివృద్ధికి సహకరించాలన్న సిఎం రేవంత్

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-జనవరి2:

సచివాలయంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ కుమార్ బేరి బృందం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కలతో సమావేశమయ్యారు. రాష్ట్ర సమగ్ర ప్రగతి, అభివృద్ధి అంశాలు, విధాన కార్యక్రమాలు, సహకారంపై చర్చించారు. మిగతా 2లో..



# నేటితో ముగియనున్న ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

- లేట్ ఫీజు రూ.2,500 చెల్లించేందుకు లాస్ట్ ఛాన్స్
- మరో 32 పరీక్షా కేంద్రాల పెంపు

వివరాలు 03లో..

# కాళేశ్వరంపై జ్యుడిషియల్ ఎంక్వైరీ..



- ఇందులో బీఆర్ఎస్, బీజేపీ కలిపే వాటాలు
- ఇప్పుడు కిషన్ రెడ్డి విమర్శలు చేయడం దారుణం: ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-జనవరి2:

**కాళేశ్వరం ప్రాజెక్టుపై ఈ** వారంలో జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం సెక్రటేరియట్ మీడియా సెంటర్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్, బీజేపీ కలిసి అవినీతికి పాల్పడ్డాయన్నారు. కాళేశ్వరంపై మిగతా 2లో..

# అడ్డాలపై డబ్బుల రాజకీయం

(మొదటి పేజీ తరువాయి..)

ద్వారా వెలుగులోకి రావడంతో కాంగ్రెస్ నాయకులు మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్ తీరును ఎండగడుతూ ప్రజలకు, పాత్రికేయులు, సోషల్ మీడియా ద్వారా వివరించే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో బిఆర్ఎస్ నాయకుల, మున్సిపల్ చైర్మన్ అవినీతి బట్ట బయలు కావడంతో ఆగమేఘాల మీద సంఘటన స్థలానికి చేరుకున్న చైర్మన్ గట్టు యాదవ్ మానవీయ కోణంలో అడ్డదారులకే డబ్బాలు ఇవ్వాలని నిర్ణయించామని తన సమక్షంలోనే మేస్త్రి, వెల్డర్ లకు డబ్బులు ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజల ముందు కట్టు కథ సృష్టించారు. చైర్మన్ సమక్షంలో మేస్త్రీకి, వెల్డర్ కు డబ్బులు ఇస్తే ఇప్పటివరకు డబ్బాలు ఎందుకు వేయించలేదని అడ్డమీది వ్యాపారులకు న్యాయం చేసేందుకు ఏడాది కాలంగా ఎందుకు నాన్చుతూ వచ్చారని ఇలాంటి అనేక ప్రశ్నలకు చైర్మన్ గట్టు యాదవుతో సమాధానం కరువైంది. పరువును నిలుపుకునేందుకు చేసిన కట్టు కథ అని స్పష్టంగా తేలిపోయింది. దీంతో తెర వెనక ఏం జరిగిందో తెలియదు కానీ, భవిష్యత్తులో పరువు పోతుందని భావించాడో ఏమో తెలియదు కానీ అడ్డా దారులు లంచంగా ఇచ్చిన డబ్బులు తమకు వచ్చాయంటూ కాంగ్రెస్ నాయకుల వల్ల తమకు న్యాయం జరిగిందని చెప్పుకుంటూ ఉండడం మునిసిపాలిటీలో బిఆర్ఎస్ అవినీతికి తార్కారణంగా నిలుస్తోంది.

# కాంగ్రెస్‌తోనే పయనం

## పార్టీలో చేరడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశానికి రక్ష
- ఇడుపులపాయ వద్ద తండ్రి సమాధి వద్ద నివాళి
- కొడుకు పెళ్లి పత్రికను సమర్పించి శ్రద్ధాంజలి
- త్వరలోనే వివరాలు తెలుస్తాయని షర్మిల వ్యాఖ్య

కడప, నేటి ఫోకస్ న్యూస్-జనవరి2:

కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నానని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. కాంగ్రెస్ మాత్రమే సెక్యులర్ పార్టీ అని, దేశానికి కాంగ్రెస్ వల్లనే లబ్ది జరుగు తుందని నమ్ముతున్నానన్నారు. 'రేపే ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్టానాన్ని కలుస్తున్నా. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవాలని ఉద్దేశంతోనే తెలంగాణలో పోటీ చెయ్యలేదు. మా మద్దతుతోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో 31 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మేము పోటీ పెట్టకపోవడమే ప్రధానకారణం. కేసీఆర్ అరాచక పాలనను అంతమొందించేందుకు నా వంతు కృషి చేశాను. రెండు రోజుల్లో అన్ని విషయాలు.. అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్తా. కాంగ్రెస్ పార్టీలోకి చేరడం అయితే ఖాయం. నా కుమారుడి వివాహం సందర్భంగా మా తండ్రి ఆశీస్సులు తీసుకోవడానికి ఇక్కడికి వచ్చాను.' అని షర్మిల అన్నారు. అంతకుముందు ఆమె కుమారుడి పెళ్లి పత్రికను ఇడుపులపాయ తండ్రి సమాధివద్ద ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరుతున్నానని షర్మిల ప్రకటించారు. కుటుంబ సమేతంగా ఇడుపుల పాయ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహ మొదటి పత్రికను వైఎస్ ఘాట్ వద్ద ఉంచారు. ఈ తర్వాత మీడియాతో మాట్లాడారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మనవడు వైఎస్ రాజారెడ్డి పెళ్లి కాబోతుందని.. ఈ సందర్భంగా వైఎస్సార్ సమాధి వద్ద వివాహ పత్రికను ఉంచి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. వైఎస్సార్ తో పాటు ప్రజలందరి దీవెనలు కొత్త దంపతులపై ఉండాలని కోరుకున్నారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయాలని ఇది వరకే నిర్ణయించామని షర్మిల తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామన్నారు. ఇవ్వాళ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందన్నారు. కేసీఅర్ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని దించడంలో వైఎస్సార్‌టిపి చాలా పెద్ద పాత్ర పోషించిందని గుర్తు చేశారు. 31 నియోజక వర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 10 వేల లోపు మెజారిటీతోనే గెలిచారని.. దీనికి కారణం జాఖీ తెలంగాణ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయక పోవడమేనన్నారు. తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి ఉంటే కాంగ్రెస్ కి ఇబ్బంది అయి ఉండేదని గుర్తు చేశారు. ఈ కృతజ్ఞత భావం కాంగ్రెస్ పార్టీకి కూడా ఉందని తెలిపారు. మా త్యాగానికి విలువ నిచ్చి మమ్మల్ని కాంగ్రెస్ పార్టీలో చేరమని ఆహ్వానం పంపారని.. కాంగ్రెస్ లో చేరడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద సెక్యులర్ పార్టీ.. ప్రతి ఒక్కరికీ భద్రత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీని బలపరచాలని నిర్ణయించుకున్నామన్నారు. బుధవారమే ఢిల్లీకి వెళ్తున్నాం.. ఒకటి రెండు రోజుల్లో అందరి ప్రశ్నలకు సమాధానం దొరుకుతుందని తెలిపారు. ఏపీలో రాజకీయాలపై ఇలా స్పందించారు. 4వ తేదీ ఉదయం 11 గంటలకు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. అదే సమయంలో వైఎస్ఆర్టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయనున్నారు. షర్మిలకు ఏపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తారని కొద్దికాలంగా ప్రచారం జరుగుతుంది. అయితే, షర్మిలకు ఏఐసీసీ పదవి అప్పగిస్తారా? ఏపీ పీసీసీ పగ్గాలు అప్పగిస్తారా? అనే అంశంపై సస్పెన్స్ కొనసాగుతుంది. రాహుల్ గాంధీ షర్మిలకు ఏపీ పీసీసీ బాధ్యతలు అప్పగించేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అలాకాకుంటే ఏఐసీసీ, సిడబ్ల్యూసీలో ఏదైనా ఒక పదవి ఇచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# 76 కిలోమీటర్లు.. 5 సెక్టార్లు..



(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పటికే స్పష్టత ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. పలు అంశాలను దృష్టిలో ఉంచుకుని వాటిని నవీకరిస్తున్నట్లు తెలిపారు. విమానాశ్రయానికి గత ప్రభుత్వం ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే దూరం తగ్గించి మెట్రో నిర్మిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. బీహెచ్ఈఎల్ నుంచి ఎయిర్‌పోర్టుకు 32 కిలోమీటర్లు ఉంటుందన్న సీఎం రేవంత్.. ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో ఉంటుందని చెప్పారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓవైసీ హాస్పిటల్ మీదుగా చాంద్రాయణగుట్ట వద్ద ఎయిర్‌పోర్టుకు వెళ్లే మెట్రో లైన్‌ను లింక్ చేస్తామని వెల్లడించారు. అవసరమైతే మియాపూర్ నుంచి రామచంద్రపురం వరకు, మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోను ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. తాము ప్రతిపాదిస్తున్న మెట్రో లైన్స్ గత ప్రభుత్వం ప్రతిపాదించిన మొత్తం కంటే తక్కువ అవుతుందని న్యూ ఇయర్ రోజున మీడియా ప్రతినిధులకు తెలిపారు. అందుకు తగ్గట్టుగానే అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. మెట్రో విస్తరణ, కొత్త మార్గాలపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు. ఐదు సెక్టార్లలో హైదరాబాద్ మెట్రో అభివృద్ధికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు మెట్రో ఫేజ్ -2 పై అధ్యయనం పై త్వరగా రిపోర్ట్ ఇవ్వాలని సీఎం ఆదేశించారు. దారుషిఫా జంక్షన్ నుంచి శాలిబండ వరకు, దారుషిఫా నుంచి ఫలక్నుమా వరకు 100 ఫీట్ల రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రోడ్డు వైండింగ్ కోసం స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం పెట్టి సూచనలు అభ్యంతరాలు తీసుకోవాలి. ఈ మార్గంలో 103 మతపరమైన ప్రార్థనా మందిరాలు హెరిటేజ్ భవనాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకొని సమన్వయం చేసుకోవాలి. ప్రతిపాదిత మెట్రో మార్గాలను సూచించారు. ఈ ప్రణాళికలను సమగ్ర పద్ధతిలో త్వరగా సిద్ధం చేసి, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి లేఖ రాసేందుకు రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# కాంగ్రెస్‌తోనే పయనం

(మొదటి పేజీ తరువాయి..)

వివాహం సందర్భంగా మా తండ్రి ఆశీస్సులు తీసుకోవడానికి ఇక్కడికి వచ్చాను.' అని షర్మిల అన్నారు. అంతకుముందు ఆమె కుమారుడి పెళ్లి పత్రికను ఇడుపులపాయ తండ్రి సమాధివద్ద ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరుతున్నానని షర్మిల ప్రకటించారు. కుటుంబ సమేతంగా ఇడుపుల పాయ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహ మొదటి పత్రికను వైఎస్ ఘాట్ వద్ద ఉంచారు. ఈ తర్వాత మీడియాతో మాట్లాడారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మనవడు వైఎస్ రాజారెడ్డి పెళ్లి కాబోతుందని.. ఈ సందర్భంగా వైఎస్సార్ సమాధి వద్ద వివాహ పత్రికను ఉంచి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. వైఎస్సార్ తో పాటు ప్రజలందరి దీవెనలు కొత్త దంపతులపై ఉండాలని కోరుకున్నారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయాలని ఇది వరకే నిర్ణయించామని షర్మిల తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామన్నారు. ఇవ్వాళ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందన్నారు. కేసీఅర్ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని దించడంలో వైఎస్సార్‌టిపి చాలా పెద్ద పాత్ర పోషించిందని గుర్తు చేశారు. 31 నియోజక వర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 10 వేల లోపు మెజారిటీతోనే గెలిచారని.. దీనికి కారణం జాఖీ తెలంగాణ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయక పోవడమేనన్నారు. తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి ఉంటే కాంగ్రెస్ కి ఇబ్బంది అయి ఉండేదని గుర్తు చేశారు. ఈ కృతజ్ఞత భావం కాంగ్రెస్ పార్టీకి కూడా ఉందని తెలిపారు. మా త్యాగానికి విలువ నిచ్చి మమ్మల్ని కాంగ్రెస్ పార్టీలో చేరమని ఆహ్వానం పంపారని.. కాంగ్రెస్ లో చేరడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద సెక్యులర్ పార్టీ.. ప్రతి ఒక్కరికీ భద్రత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీని బలపరచాలని నిర్ణయించుకున్నామన్నారు. బుధవారమే ఢిల్లీకి వెళు న్నాం.. ఒకటి రెండు రోజుల్లో అందరి ప్రశ్నలకు సమాధానం దొరుకుతుందని తెలిపారు. ఏపీలో రాజకీయాలపై ఇలా స్పందించారు. 4వ తేదీ ఉదయం 11 గంటలకు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. అదే సమయంలో వైఎస్ఆర్టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయనున్నారు. షర్మిలకు ఏపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తారని కొద్దికాలంగా ప్రచారం జరుగుతుంది. అయితే, షర్మిలకు ఏఐసీసీ పదవి అప్పగిస్తారా? ఏపీ పీసీసీ పగ్గాలు అప్పగిస్తారా? అనే అంశంపై సస్పెన్స్ కొనసాగుతుంది. రాహుల్ గాంధీ షర్మిలకు ఏపీ పీసీసీ బాధ్యతలు అప్పగించేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అలాకాకుంటే ఏఐసీసీ, సిడబ్ల్యూసీలో ఏదైనా ఒక పదవి ఇచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# చర్చలు విఫలం

(మొదటి పేజీ తరువాయి..)

వారి డిమాండ్లపై మంత్రుల బృందం చర్చించింది. ఏపీ మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఆదిమూలపు సురేష్, కొందరు ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. అయితే వేతనానికి సంబంధించిన డిమాండ్ ను నెరవేర్చలేమని కార్మిక సంఘాల ప్రతినిధులకు మంత్రుల కమిటీ స్పష్టం చేసింది. జనవరి 12 లేదా 17న మరోసారి చర్చించాలని మంత్రుల కమిటీ భావిస్తోంది. మున్సిపల్ కార్మికుల డిమాండ్లను సీఎం జగన్ కు మరోసారి వివరిస్తామని మంత్రులు పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు డిసెంబర్ 26 నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కాంట్రాక్ట్ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. దాంతో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. కరోనా కేసులు పెరుగు తున్న సమయంలో పారిశుద్ధ్య కార్మికులు తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు మొగ్గుచూపారు. అంటు వ్యాధులు వ్యాపించే సీజన్ కావడంతో ఏపీ ప్రభుత్వంపై రోజురోజుకూ ఒత్తిడి పెరుగుతోంది. సమాన పనికి సమాన వేతనం, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ సహా 13 డిమాండ్లను నెరవేర్చాలని వారు సమ్మె చేస్తున్నారు. అంగన్వాడీ సంఘాల తరహాలోనే మున్సిపల్ కార్మిక సంఘాల ప్రతినిధులతో తొలి దఫా చర్చలు విఫలమయ్యాయి. రెండోసారి మున్సిపల్ కార్మిక సంఘాలతో ఏపీ ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దాంతో పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కొనసాగనుంది. ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తమ వేతనం సైతం 26 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం రూ.15వేల వేతనం ఇస్తున్నారు. పని ఒత్తిడి, అనారోగ్య సమస్యల కారణంగా.. కార్మికుల సంఖ్యను పెంచాలన్న డిమాండ్‌ను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. మరోవైపు వేతనం పెంచాలన్న డిమాండ్ ను నెరవేర్చుకోవాలని పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు దిగారు. తమ డిమాండ్లకు ఏపీ ప్రభుత్వం అంగీకరించకపోవడంతో, తమ సమస్యలు తీరే వరకు సమ్మె కొనసాగించాలని కార్మిక సంఘాలు భావిస్తున్నాయి.

# పార్లమెట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌లను ఓడించాలి

సిద్దిపేట, నేటి ఫోకస్ న్యూస్-జనవరి2:

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాలు బీజేపీ, కాంగ్రెస్‌కు పట్టవని అన్నారు. కేసీఆర్‌కు రైతుల మీద ఉన్న ప్రేమ కాంగ్రెస్‌కి ఉందా అని నిలదీశారు. 4 వేల ఫించన్ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 9వ తేదీన 2 లక్షలు రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు మాట తప్పారన్నారు. 6 కాంగ్రెస్ గ్యారెంటీలపై ప్రశ్నిస్తుంటే తనకు తొందరెక్కువ అని అంటున్నారు..కాంగ్రెస్ నేతలు ఏం చెప్పారో అదే తాను గుర్తుచేస్తున్నానని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. మంగళవారం నాడు దుబ్బాకలో బీఆర్ఎస్ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ... ప్రభుత్వం రాలేదని నిరాశ పడవద్దని మనకు ఇది ఒక స్పీడ్ బ్రేకర్ లాంటిదేనని చెప్పారు. తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామ రక్ష లాంటిదన్నారు. మనం ఎన్నో విజయాలు, అపజయాలు చూశాం.. మనకు పూల బాట తెలుసు, ముళ్ల బాట తెలుసునని అన్నారు. బీఆర్ఎస్ లేకుంటే తెలంగాణనే లేదన్నారు. కాంగ్రెస్ నేతలు అధికారంలోకి రావడానికి ఒకటి కాదు రెండు కాదు.. 412 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. కరెంట్ బిల్లు కట్టవద్దని తాము అధికారంలోకి రాగానే 200 యూనిట్లు ఫ్రీ అని కాంగ్రెస్ నేతలు చెప్పారన్నారు. ఇప్పుడు మాత్రం ముక్కుపిండి మరీ కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తాము రాగానే రైతు బంధు 15000 ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రజలతో కలిసి మెలిసి ఉందాం.. తెలిసో తెలియకో ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే సరిదిద్దుకుందామన్నారు. భవిష్యత్తు మనదే.. కార్యకర్తలు అధైర్య పడద్దని చెప్పారు. ఏడాది తర్వాత ఖచ్చితంగా ప్రజలు మళ్లీ మనల్నే ఆదరిస్తారని.. ఇప్పటికే ప్రజల్లో ఆలోచన మొదలైందన్నారు. రెండు జాతీయ పార్టీలకు కేంద్రంలో అధికారం కావాలి తప్ప, తెలంగాణ ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు. తెలంగాణ రాగానే లోయర్ సీలేర్ పవర్ ప్రాజెక్టు ఉన్న ఏడు మండలాలను బీజేపీ ఆంధ్రలో కలిపిందని.. దానికి కాంగ్రెస్ మద్దతును ఇచ్చిందని ధ్వజమెత్తారు. ఆ రోజు రాజ్యసభలో కాంగ్రెస్ మద్దతు ఇవ్వకపోతే ఆ ఏడు మండలాలు ఆంధ్రలో కలిసేవి కాదని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు పట్టవన్నారు. రాష్ట్ర హక్కుల కోసం పోరడాలంటే అది బీఆర్ఎస్‌కే సాధ్యమన్నారు. బీజేపీ అడుగులకు మడుగులు వత్తే పార్టీ కాంగ్రెస్ అని హేలన చేశారు. రేపు పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగాలంటే ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నెరవేర్చాలన్నారు. ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ వైఖరిని ప్రజల్లో చర్చకు పెట్టాలని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు.

# కాళేశ్వరంపై జ్యుడిషియల్ ఎంక్వైరీ..

(మొదటి పేజీ తరువాయి..)

పదేళ్ల నుంచి సీబీఐ విచారణ ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం డ్యామేజ్ రిపేర్ చేసే బాధ్యత ఏజెన్సీదేనని చెప్పారు. కిషన్‌రెడ్డి నిరాధారమైన ఆరోపణలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ 3500 రోజులు సన్నిహితంగా గడిపి 20 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్రమంత్రి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకి కేంద్రంలో ఉన్న బీజేపీ మద్దతు ఇచ్చిందన్నారు. 'మీరు దోచుకొండి, మా వాట మాకు ఇవ్వండి' అని కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వానికి చెప్పిందన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ తన నిబంధనలు మార్చుకొని కేసీఆర్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టుకు లోన్ ఇచ్చిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మేడిగడ్డపై మాట్లాడానికి కిషన్‌రెడ్డికి కామన్ సైన్స్ ఉండాలని చెప్పారు. మేడిగడ్డ కుంగిపోయినప్పుడు కిషన్‌రెడ్డి కనీసం విజిట్ కూడా చేయలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో కట్టిన ప్రాజెక్టు కుంగిపోతే కేంద్రమంత్రి సైలెంట్‌గా ఉన్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పెంచిన అంచనాలకు కూడా కేంద్ర ప్రభుత్వమే లోన్ ఇచ్చిందన్నారు. కాళేశ్వరంపై ఆరోపణలు చేసిన కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిపక్ష నాయకులపై కేసులు వేసిన కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్‌పై విచారణ ఎందుకు జరపలేదని నిలదీశారు. కాళేశ్వరం తప్పులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జాతీయ హోదా కోసం బీఆర్ఎస్ అప్లయ్ చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిలదీశారు.

# సిఎం రేవంత్‌తో నీతి అయోగ్ చైర్మన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి..)

సమర్ధవంతమైన పాలనకు మార్గదర్శక సూత్రంగా కో-ఆపరేటివ్ ఫెడరలిజం ప్రాముఖ్యతను సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. నీతి ఆయోగ్, రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లు పరిష్కరించడానికి కలిసి పనిచేయడానికి అంగీకరించాయి. రాష్ట్రాభివృద్ధి, కీలక రంగాలకు సంబంధించి ప్రాధాన్యతలను, రాష్ట్ర అవసరాలను ముఖ్యమంత్రి నీతి ఆయోగ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి తమవంతుగా సహకారమందిస్తామన్నారు. కేంద్రం నుంచి అందవలసిన న్యాయమైన కేటాయింపులు, విధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రాష్ట్రానికిచ్చే నిధులు, వనరుల మంజూరు గురించి చర్చించారు. ముఖ్యమంత్రి నీతి ఆయోగ్ దృష్టికి తీసుకొచ్చిన అంశాల్లో 16వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చే నిధుల కేటాయింపు పెరిగేలా చూడాలన్నారు. ఆరోగ్యం, విద్యలో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయింపు పెంచాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని సెక్షన్ 94(2) ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గ్రాంట్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.1800 కోట్ల నిధుల విడుదల గురించి చర్చించారు. వినూత్న పాలనా పద్ధతులు, విజయవంతమైన నమూనాలను పరస్పరం సహకరించుకోవాలని అంగీకారం తెలిపారు. స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మెరుగైన పద్ధతులను అవలంబించాలని నీతి ఆయోగ్ సూచించడం జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్సెస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి, రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో గ్రాడ్యుయేషన్ కోర్సులను అభ్యసిస్తున్న యువతలో నైపుణ్యాలను పెంపొందించాలని నిర్ణయించారు. సోలార్ ఎనర్జీని వినియోగించుకోవడంపై సమావేశంలో చర్చించి రాష్ట్రానికి సహకరించాలని కోరింది. చర్చల్లో భాగంగా రాష్ట్ర సామర్థ్యాలను పటిష్టం చేయడానికిగాను స్టేట్ ఇన్స్టిట్యూట్ అఫ్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్.ఐ.టి) ను రాష్ట్ర లో ఏర్పాటుపై దృష్టి సారించారు. అంతర్జాతీయ అత్యుత్తమ స్థాయిలతో మోడల్ ద్వారా సబర్మతి రివర్ ఫ్రంట్ మరియు నమామి గంగే వంటి ప్రోజెక్టుల మాదిరిగానే మూసి రివర్ ఫ్రంట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి కోసం సాంకేతిక సహకారం అందించాలని కోరారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్స్ ఏర్పాటు కోసం సహకరించాలని కోరారు. ల్గ÷దరాబాద్ ను కాలుష్య రహిత నగరంగా అభివృద్ధి చేయ డానికి కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో కేందప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని భాగస్వామ్యంతో కలసి పనిచేయాలని నిర్ణయం. నీతి ఆయోగ్ పాలక మండలిలో రాష్ట్ర భాగస్వామ్యం కావాలని నీతి ఆయోగ్ కోరింది. నిర్మాణాత్మక మద్దతు మరియు సహకారం నీతి ఆయోగ్ కు అందిస్తామని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సమావేశములో నీతిఆయోగ్ నుండి వైస్ చైర్మన్ సుమన్ కుమార్, మెంబెర్ విజయ కుమార్ కుమార్ పాల్గొన్నారు.



## చదువులతల్లి సావిత్రీబాయి పూలే

### జయంతి సభలో మంత్రి సీతక్క

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి2:**
చదువుల తల్లి సావిత్రిబాయిపూలేను మహిళలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయత్‌రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. దేశంలోనే ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి మహిళల విద్యకోసం పోరాడిన సామాజిక విప్లవకారిణి అని కొనియాడారు. సావిత్రిబాయిపూలే ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతీలో సావిత్రిబాయిపూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడారు. సావిత్రిబాయిపూలే స్ఫూర్తితోనే నేడు మహిళలు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. అలాంటి మహానీయురాలి జయంతి నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. అంతకుముందు ఆమె భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, వ్యవస్థాపకురాలు బెల్లం మాధవిలతో కలసి జ్యోతి ప్రజ్వలనం చేసి సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై కేసు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జనవరి2:**
ప్రజాభవన్ వద్ద ఇటీవల ఓ కారు బీభత్సం సృష్టించిన కేసులో నిందితుడు బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు అని పోలీసులు గుర్తించారు. అయితే అతడు పరారీలో ఉన్నట్లు గతంలో పోలీసులు తెలిపారు. తాజాగా ఈ కేసు వ్యవహారంలో కీలక మలుపు చోటు చేసుకుంది. షకీల్ కొడుకును పోలీస్ స్టేషన్ నుంచి తప్పించినందుకు మాజీ సీఐ దుర్గారావుపై కేసు నమోదు చేయాలని పోలీసులు నిర్ణయించారు. అటు కుమారుడిని రహస్యంగా విదేశాలకు పంపిన మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై కూడా కేసు నమోదు చేయనున్నారు. డిసెంబర్ 23వ తేదీ అర్ధరాత్రి బీఎండబ్ల్యూ కారును నడుపుతున్న షకీల్ కుమారుడు.... అతివేగంతో వచ్చి ప్రజా భవన్ ఎదుట ఉన్న బారికేడ్లను ఢీ కొట్టాడు. ఆ సమయంలో కారులో ఇద్దరు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు ఉన్నట్లు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయినట్లు పోలీసులు వెల్లడించారు. నిజానికి కారు నడిపింది మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు అయినా అతడిని తప్పించి కారులో ఉన్న మరో యువకుడిపై కేసు పెట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. షకీల్ కుమారుడు సోహెల్‌కు బదులుగా కారులో ఉన్న మరో యువకుడు అబ్దుల్ అసిఫ్ కారును డ్రైవ్ చేసినట్లుగా కేసు నమోదైంది. దీంతో అతడిని పోలీసులు రిమాండ్‌కు పంపారు. కాగా గతంలోనూ సోహెల్ పలు రోడ్డు ప్రమాదాలకు కారణమైనట్లు ఆరోపణలు ఉన్నాయి.

## తెలంగాణలో పెట్రోల్‌కు సమస్య లేదు

**హైదరాబాద్,జనవరి2:**
తెలంగాణలో పెట్రోల్‌కి ఎలాంటి సమస్య లేదని తెలంగాణ స్టేట్ పెట్రోల్ బంక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... మెటల్ వెకిల్ యాక్ట్ సవరణలో భాగంగా నిరసన తెలిపారని చెప్పారు. కానీ రేపు ఎల్లుండి పెట్రోల్ బంక్‌లు బంద్ అంటు వస్తున్న వార్తలు సరికాదన్నారు. వినియోగ దారులకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. అన్ని బంక్‌లో పెట్రోల్ అందుబాటులో ఉంటుదన్నారు. గాబరపడి ఎక్కువ మొత్తంలో ఎవరు పెట్రోల్ ,డీజిల్ కొనుగోలు చేయొద్దని మనవి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బంక్‌ల్లో పెట్రోల్ లోడ్ అవుతుందని అమరేందర్‌రెడ్డి చెప్పారు.

## బిపి పెరిగి హెడ్ కానిస్టేబుల్ మృతి

**నేటి ఫోకస్ న్యూస్, నాగర్‌కర్నూల్-జనవరి2:**
విధుల్లో ఉండగా రక్తపోటు అధికమై చికిత్స పొందుతూ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు మృతి చెందారు.నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు డ్యూటీలో ఉండగానే ఒక్కసారిగా అధిక రక్తపోటుకు గురై కిందపడిపోయాడు. గుర్తించిన సహచరులు దవాఖానకు తరలించారు. కాగా, హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ శ్రీనివాసులు మృతి చెందాడు.

## సిఎం రేవంత్‌తో కూనంనేని తదితరుల భేటీ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జనవరి2:**
సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీపీఐ నేతలు కూనంనేని సాంబశివ రావు, నారాయణ, చాడ వెంకట్ రెడ్డి, ఇతర నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మేలు చేసే ప్రతి పనిలో ప్రభుత్వానికి తమ వంతు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు.




# నామినేటెడ్ పోస్టులపై

# గ్రేటర్ నేతల్లో ఆశలు

- సికింద్రాబాద్ ఎంపిపై అంజన్ ఆశలు
- ఎంపి ఎన్నికల్లో సీటు కోసం పలువురు నేతల పట్టు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్, జనవరి2:**
మొన్నటి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడినవారు, ఎమ్మెల్యే టికెట్లు దక్కనివారు నామినేటెడ్ పోస్టులపై గంపెడాశతో ఉన్నారు. గత ప్రభుత్వం నామినేటెడ్ చేసిన పోస్టులను ఇటీవల రద్దు చేస్తూ కొత్త ప్రభుత్వం ఉత్తర్వులివ్వగా, ఆయా పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతామని ప్రకటించింది. పార్టీ కోసం పనిచేసే వారితో వాటిని నింపుతామని తెలిపింది. ముందే కీలక పోస్టులను దక్కించుకునేం దుకు గ్రేటర్ నేతలు కొందరు పార్టీ అగ్రనేతల చుట్టూ తిరుగుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రేటర్ నేతల్లో ఉత్సాహం నెలకొంది. గత నెలరోజులుగా పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సుదీర్ఘకాలం తర్వాత పార్టీ అధి కారంలోకి వచ్చినా గ్రేటర్‌లో ఒక్క సీటు గెలువక పోవడం పార్టీకి కొంత ఇబ్బందిగా మారింది. దీంతో గ్రేటర్‌లో పట్టు బిగించేందుకు పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. గుండెకాయలాంటి రాజధానిలో పార్టీ ప్రాతినిధ్యం పెంచేందుకు కసరత్తు చేస్తోంది. గ్రేటర్‌లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా చాలా బలహీనంగా ఉన్నది. పార్టీ టికెట్ల కోసం పోటీ ఉన్నా ఓట్లు రాబట్టడంలో వెనుకంజలో ఉన్నది. గ్రేటర్‌వ్యాప్తంగా 24 నియోజకవర్గాలు ఉండగా అన్ని నియోజకవర్గాల్లోనూ టికెట్ల కోసం పోటీపడ్డారు. కొందరు అధిష్టానం బుజ్జగింపులతో సర్దుకోగా, మరికొందరు పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి వేరే పార్టీలో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభావం చూపినా గ్రేటర్ లో మాత్రం ప్రభావం చూపలేకపోయింది. 24 నియో జకవర్గాల్లో ఒక్క సీటును గెలుచు కోలేకపోయింది. మున్ముందు ఈ పరిస్థితిని అధిగమించేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించి నట్లు తెలిసింది. గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ను సంస్థాగతంగా బలోపేతం చేయడానికి నామినేటెడ్ పోస్టులు కొంతమేర దోహద పడుతాయని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. పార్టీ బాధ్యతలతో ప్రభుత్వంలోని వివిధ రకాల నామినేటెడ్ పోస్టులను భర్తీ పక్రియను త్వరలోనే చేపట్టనున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అందించే సంక్షేమ పథకా లన్నీ ప్రజలకు చేరవేసేందుకు ఆ పార్టీ నేతలకు బాధ్యతలను అప్పగించనున్నారు. అందులో భాగం గానే ఇప్పటికే ఓడిపోయిన నేతలను ఆయా నియోజ కవర్గాల్లో సంక్షేమ పథకాల అమలులో భాగస్వాము లను చేస్తున్నారు. వివిధ నియోజకవర్గాల వారీగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసిన వారిని నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా నియమించాలని పార్టీ యోచిస్తున్నట్లు తెలిసింది. గ్రేటర్‌లో ఓడిపోయిన నేతలను ఒకరిద్దరినీ ఎమ్మెల్సీలుగా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గవర్నర్ కోటాలో నామినేటయ్యే వారిలో క్రీడారంగం నుంచి అజారుద్దీన్ పేరును ప్రతిపాదించేందుకు అవకాశముంది. అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడం వల్ల నగరంలో అత్యధికంగా ఉండే మైనార్టీ వర్గానికి ప్రాధాన్యమిచ్చినట్లు అవుతుందని లెక్కలేస్తున్నారు. అలాగే ఇటీవల ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులను ముగ్గురినీ ఎంపీ అభ్యర్థులుగా సికింద్రా బాద్, మల్కాజిగిరి, హైదరాబాద్ నుంచి బరిలో నిలి పేందుకు పరిశీలిస్తున్నారు. ఓడిపోయిన అభ్యర్థులకు నియోజకవర్గంపై పట్టు ఉండడంతోపాటు ఓడి పోయిన సానుభూతితోపాటు కాంగ్రె?సకు లోక్‌సభ ఎన్నికల్లో ఉండే ఊపుతో గెలుపొందడానికి అవకాశా లున్నాయని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. కొన్నేళ్లుగా పార్టీని నమ్ముకొని ఉన్నవారిని, గత ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసినవారిని గుర్తిం చేందుకు టీపీసీసీ నాయకత్వం సిద్ధమవుతున్నది. సుమారు 60 వరకు వివిధ రకాల నామినేటెడ్ పోస్టులు ఉండగా టికెట్ దక్కకపోయిన కానీ పార్టీ కోసం పని చేసిన నేతలకు నామినేటెడ్ పోస్టు ద్వారా సేవలను వినియోగించుకోవాలని భావిస్తోంది. ఎల్‌బీనగర్ టికెట్ ఆశించిన దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి ప్రస్తుతం కార్పొరేటర్. ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ నుంచి పలువురు కార్పొరేటర్లు కాంగ్రె?సలో చేరారు. జీహెచ్‌ఎంసీలో కాంగ్రెస్ సంఖ్యా బలం 2 నుంచి 10కి పైగా చేరడంతో జీహెచ్‌ఎంసీ ఎ÷–లోర్‌లీడర్‌గా నియమించి అదనపు బాధ్యతలను అప్పగించనున్నారు. అదేవిధంగా మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ టికెట్ ఆశించి భంగపడిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, శేరిలింగంపల్లి టికెట్ ఆశించి భంగపడిన రఘునాథ్ యాదవ్.. ఇలా నగరంలోని పలు నియో జకవర్గాల్లో పార్టీ కోసం పని చేసిన నేతలకు నామినే టెడ్ పదవులు వరిస్తాయని ఆ పార్టీ నేతలు అంటున్నారు.



## పార్లమెంట్ ఎన్నికలపై బిఆర్‌ఎస్ దృష్టి

- నేటి నుంచి పార్టీ నేతలతో కెటిఆర్ సమీక్ష
- వచ్చే లోక్‌సభలో గెలుపే లక్ష్యంగా భేటీలు




**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి2:**
తెలంగాణ ఎన్నికలలో పరాభవంతో డీలా పడిపోయిన బీఆర్‌ఎస్ నేతలు, శ్రేణులను వచ్చే లోక్‌సభ ఎన్నికల కోసం సమాయత్తం చేయడంపై బీఆర్‌ఎస్ దృష్టి పెట్టింది. బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు ఇందు కోసం కసరత్తు ప్రారంభించారు. కసరత్తులో భాగంగా కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ శాసనసభ్యులు, ముఖ్యనేతలతో వరుస భేటీలకు రెడీ అయ్యారు. బుధవారం నుంచి వరుస భేటీలతో పార్లమెంట్ ఎన్నికలకు నేతలను సన్నద్ధం చేయబోతున్నారు. ఈ భేటీలలో లోక్ సభ ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహం, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై చర్చించి నేతలకు, క్యాడర్ కు దిశా నిర్దేశర చేయనున్నారు. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికలలో సిట్టింగులకు టికెట్లు కేటాయించడం వల్లనే భంగపాటుకు గురయ్యామన్న అంచనాల నేపథ్యంలో కేటీఆర్ ప్రధానంగా లోక్ సభ అభ్యర్థుల మార్పుపై దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలలో సిట్టింగులకు టికెట్లు ఇవ్వకుండా ఉంటే మరిన్ని స్థానాలలో బీఆర్‌ఎస్ విజయం సాధించి అధికారపగ్గాలను అందుకుని ఉండేదన్న భావనలో ఉన్న పార్టీ అధినాయత్వం, అటువంటి పొరపాటు లోక్ సభ ఎన్నికలలో జరగకుండా పార్టీ అభ్యర్థుల ఎంపికలో ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలన్న నిశ్చయయంతో ఉంది. ఇటీవలి ఎన్నికల్లో గ్రేటర్‌లో బీఆర్‌ఎస్ కు ప్రజలలో గట్టి పట్టు ఉందని రుజువు కావడంతో ఇక్కడ ఉన్న రెండు పార్లమెంటు స్థానాలలోనూ అభ్యర్థులను రంగంలోకి దింపాలని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి స్థానాల నుంచి పార్టీ ఎవరిని పార్టీ బరిలోకి దింపనున్నదన్న దానిపై పార్టీలో ఆసక్తి వ్యక్తం అవుతోంది. ఈ రెండు లోక్‌సభ స్థానాల పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్‌ఎస్ విజయం సాధించింది. దీంతో ఈ రెండు లోక్ సభ స్థానాలలోనే పోటీ కోసం తహతహలాడుతున్న బీఆర్‌ఎస్ ఆశావహుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఇతర జిల్లాలకు చెందిన నేతలు సైతం ఈ రెండు స్థానాలలోనూ ఎక్కడో ఒక చోట నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసేందుకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆసక్తి చూపుతుండగా.. మహబూబ్‌నగర్‌కు చెందిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిలూ కూడా రేసులో ఉన్నామంటున్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సైతం తమ కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. సికింద్రాబాద్ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తనయుడు సాయికిరణ్ కూడా రేసులోకి వచ్చారు. అలాగే దాసోజు శ్రవణ్ కూడా ఇక్కడి నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. అయితే గ్రేటర్ పరిధిలోనే ఉన్న హైదరాబాద్ పార్లమెంట్ స్థానంపై మాత్రం బీఆర్‌ఎస్ పెద్దగా దృష్టి పెట్టడం లేదు.

## ప్రజలకు చేరువగా కాంగ్రెస్ ప్రభుత్వం : మంత్రి పొంగులేటి



**నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-జనవరి2:**
కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ఉవ్వెత్తున నడుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదవాడిని అన్ని రంగాల్లో అదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకైక ఎజెండా అని స్పష్టం చేశారు. ప్రజలు కోరుకునేదే ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తప్పించుకోకుండా ఇబ్బందులను అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తేల్చిచెప్పారు. మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణం పేరుతో మట్టి దిబ్బలను తరలించి కొంత మంది కోట్ల రూపాయల సంపాదించారని ఆరోపించారు. అక్రమార్కులను వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఖమ్మంలో కోట్లు విలువచేసే భూమిని కబ్జా చేస్తే వారి నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్తి పేదలకు దక్కుతుందన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే తిరిగి అప్పగించాలని లేకుంటే ప్రభుత్వం తన పని తను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

### దేశంలో పెరుగుతున్న

## కోవిడ్ కేసులు

### తాజాగా 263 కొత్త కేసులు నమోదు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జనవరి2:**
దేశ వ్యాప్తంగా కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్ 1 కేసులు పెరిగిపోతున్నాయి. తాజాగా 263 కేసులు నమోదైనట్లు వైద్యాధికారులు తెలిపారు. వాటిలో సగానికిపైగా కేరళలోనే ఉన్నట్లు వివరించారు. పది రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు ఇప్పటివరకు ఈ సబ్–వేరియంట్ ఉనికిని గుర్తించాయి.ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం రిపోర్ట్ ప్రకారం... కేరళ (133), గోవా (51), గుజరాత్ (34), ఢిల్లీ (16), కర్ణాటక (8), మహారాష్ట్ర (9), రాజస్థాన్ (5), తమిళనాడు (4), తెలంగాణ (2), ఒడిశా (1) చొప్పున యాక్టివ్ కేసులున్నాయి. డిసెంబర్ లో తొలిసారి ఈ వేరియంట్ కేసుల్ని కనుక్కున్నారు. అయితే ఇది అంత ప్రమాదకరం కాదని వైద్యులు అంటున్నారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డేటా ప్రకారం దేశంలో 573 కొత్త కరోనావైరస్ కేసులు నమోదు కాగా, క్రియాశీల కేసులు సంఖ్య మొత్తంగా 4,565 గా ఉన్నాయి.

### కొత్త ఏడాదిలో మరింత

## సమర్ధంగా పనిచేయాలి

### అటవీ సిబ్బందికి డబ్రియాల్ సూచన

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జనవరి2:**
అటవీ శాఖ ప్రధాన కార్యాలయం అరణ్య భవన్‌లో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అధికారులు, సిబ్బంది సమక్షంలో అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం. డోబ్రియాల్ కేక్ కట్ చేసి, అందరికీ శు భాకాంక్షలు తెలిపారు. శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కొత్త సంవత్సరంలో మరోసారి పని పట్ల పున:రంకితం కావాలని, ప్రభుత్వ ప్రాధామ్యాలకు అనుగుణంగా పని చేయాలని పీసీసీఎఫ్ కోరారు. విధి నిర్వహణలో సమయ పాలన, రాష్ట్ర వ్యాప్తంగా మరింతగా పచ్చదనం పెంపు, అటవీ రక్షణ ధ్యేయంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జూనియర్ అటవీ అధికారుల సంఘం రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్‌లు ఎం.సీ. ప్ఘ్గ÷యిన్, సువర్ణ, అదనపు పీసీసీఎఫ్ సునీతా భగవత్, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విషాదం మిగిల్చిన విహారయాత్ర

- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

**నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్-జనవరి2:**
విహార యాత్ర వారి పాలిట విషాదాన్ని మిగిల్చింది. వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన మహబూబాబాద్ పట్టణ శివారు ఏటిగడ్డతండా సమీపంలో మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ నుంచి కారులో మారేడుమిల్లికి విహార యాత్రకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతులు వెంగళదాసు సాయిరాం, రవితేజగా గుర్తించారు. సంగినేని సాయిరాం, లక్ష్మణ్, సాయితేజకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని క్షతగాత్రులను మహబూబాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పదేళ్లుగా బిఆర్‌ఎస్ అవినీతిపై ఎందుకు విచారించలే


- కిషన్ రెడ్డి డిమాండ్‌పై మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జనవరి2:**
కాలేశ్వరం అవినీతిపై ప్రబుత్వం ఏర్పాటు చేసిన జ్యూడీషియల్ ఎంక్వైరీకి బీజేపీ సహకరించాలని.. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అనేక కేసుల్లో కేసీఆర్ ఫ్యామిలీని బీజేపీ రక్షించిందని అన్నారు. ఇన్నేళ్లుగా కేసీఆర్ పై విచారణ ఎందుకు చేయట్లేదని బీజేపీని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌ను రక్షించేందుకే కిషన్ రెడ్డి సీబీఐ ఎంక్వైరీ కోరుతున్నారని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేసీఆర్ బినామీ అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్‌ఎస్ ఒకటేనని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిలో బీజేపీ పాత్ర శూన్యంగా ఉందని మండిపడ్డారు. పదేళ్లపాటు బిఆర్‌ఎస్‌కు వత్తాసు పలికి, వారి అక్రమాలను చూస్తూ వదిలేసిన వారు ఇప్పుడు నీతులు చెబుతున్నారని మంత్రి మండిపడ్డారు. పదేళ్లుగా అవినీతిపై డిమాండ్ చేస్తున్నా ఎందుకు పట్టించుకోలేదన్నారు. కేందరమంత్రిగా కిషన్ రెడ్డి ఏం చేశారని మంత్రి పొన్నాం నిలదీశారు. ప్రజా పాలన దరఖాస్తులకు పొడగింపు లేదని.. జనవరి 6 లోపే అందరూ అప్లై చేసుకోవాలని మంత్రి పొన్నం వెల్లడించారు. ప్రజాపాలన అప్లికేషన్లపై రాజకీయాలు ఏంటని నిలదీశారు. లేడీస్ ఫ్రీ జర్నీ స్కీంను బీఆర్‌ఎస్ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. ఆటో డ్రైవర్లు బీఆర్‌ఎస్ ట్రాప్ లో పడొద్దని పొన్నం చెప్పారు. హిట్ అండ్ రన్ కేసుల్లోని కొత్త రూల్స్‌ను ఆపేయాలని చెప్పారు. ట్రక్కు డ్రైవర్ల సమ్మెతో నిత్యావసరాల ధరలు పెరుగతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పనిసరిగా ఆమలు చేస్తామని రవాణాశాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మెహిదీపట్నం సర్కిల్ విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ సెంటర్‌ను మంత్రి పరిశీలించారు. ఇప్పటి వరకు నగర వ్యాప్తంగా ఇప్పటి వరకు కంటోన్మెంట్‌తో పాటు 650 కేంద్రాలను ఏర్పాటు చేసి 9.92 లక్షల దరఖాస్తులు స్వీకరించామని మంత్రి వివరించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జీహెచ్‌ఎంసీ అధికారులు సమర్థవంతంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పబ్లిక్ ఎక్కువ వచ్చినా ఇప్పుడున్న కౌంటర్ల కంటే అవసరం మేరకు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజాపాలనలో భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రే, ప్రత్యేక అధికారి, డిప్యూటీ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ఫోకస్ న్యూస్


# బిగ్‌బాష్ లీగ్‌లో కొత్త చరిత్ర సృష్టించిన క్రిస్ లీన్



బిగ్ బాష్ లీగ్‌లో ఆస్ట్రేలియా తుఫాన్ బ్యాట్స్‌మెన్ క్రిస్ లీన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. అది కూడా భారీ సిక్స్‌లతో కావడం విశేషం. ఈ ఏడాది బిగ్ బాష్ లీగ్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ జట్టు తరపున ఆడుతున్న లీన్.. 18వ మ్యాచ్‌లో తుఫాన్ బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు. మెల్‌బోర్న్ రెనెగేడ్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో 3వ నంబర్‌లో బ్యాటింగ్ చేసిన క్రిస్ లిన్ 34 బంతుల్లో 4 భారీ సిక్సర్లు, 4 ఫోర్లతో 56 పరుగులు చేశాడు. ఈసారి నాలుగు సిక్సర్లు కొట్టి బీబీఎల్‌లో కొత్త చరిత్ర సృష్టించాడు. అవును, బిగ్ బాష్ లీగ్ చరిత్రలో 200 సిక్సర్లు బాదిన తొలి బ్యాట్స్‌మెన్ క్రిస్ లీన్. %దీదీూ%లో మొత్తం 115 ఇన్నింగ్స్‌లు ఆడిన లీన్, మొత్తం 204 సిక్సర్లు కొట్టాడు. 292 ఫోర్లు కూడా కొట్టాడు. అంతే కాకుండా బిగ్ బాష్ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ జాబితాలో కూడా అతను అగ్రస్థానంలో ఉన్నాడు. క్రిస్ లీన్ మొత్తం 115 ఇన్నింగ్స్‌లు ఆడి ఒక సెంచరీ, 29 అర్ధసెంచరీలతో 3611 పరుగులు చేశాడు. బిగ్ బాష్ లీగ్‌లో సిక్స్ కింగ్, టాప్ రన్ లీడర్‌గా ఉన్నప్పటికీ, క్రిస్ లీన్ ఈ ఏడాది ఐపీఎల్‌కు ఎంపిక కాలేదు. ఈ ఐపీఎల్ వేలంలో రూ. 1.5 కోట్లు. అసలు ధరతో కనిపించిన లీన్ కొనుగోలుపై ఏ ఫ్రాంఛైజీ ఆసక్తి చూపలేదు. అయితే, సబ్‌స్టిట్యూట్ ప్లేయర్‌గా ఐపీఎల్‌లోకి అడుగుపెడతాడో లేదో చూడాలి.

బిగ్ బాష్ లీగ్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్న నిఖిల్ చౌదరి

ఈ ప్లేయర్ పుట్టింది ఇండియాలో.. కానీ అదరగొడుతున్నది ఆస్ట్రేలియాలో.. అవునండీ.! మీరు విన్నది నిజమే. ఓ భారత ప్లేయర్ ఆస్ట్రేలియాలోని బిగ్ బ్యాష్ లీగ్‌లో చెలరేగిపోయి ఆడుతున్నాడు. ఐపీఎల్ వద్దంటే.. బీబీఎల్ రారమ్మంది.. హెూబర్ట్ హర్రికేన్స్ జట్టు తరపున ఈ సీజన్‌తో బరిలోకి దిగాడు. ఆ ప్లేయర్ మరెవరో కాదు.. పంజాబీ ప్లేయర్ నిఖిల్ చౌదరి. పంజాబ్‌కు చెందిన 27 ఏళ్ల ఆల్ రౌండర్ నిఖిల్ చౌదరి, హెూబర్ట్ హర్రికేన్స్ తరపున తన అద్భుతమైన ప్రదర్శనలతో బిగ్ బాష్ లీగ్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. ఆసీస్ దిగ్గజం బ్రెట్ లీ మాదిరిగా ఫాస్ట్ బౌలర్ అవ్వాలనే కోరికతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన నిఖిల్ చౌదరి.. తన ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని డైనమిక్ ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. ఇటీవల సిడ్నీ థండర్స్‌తో జరిగిన %దీదీూ% మ్యాచ్‌లో, చౌదరి లీగ్‌లో తన మొట్టమొదటి వికెట్‌ను పడగొట్టడమే కాకుండా.. శిఖర్ ధావన్ సిగ్నేచర్ స్టైల్‌ను కూడా రీ-క్రియేట్ చేశాడు. భారత్ తరపున %ఖ%-19 క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు నిఖిల్ చౌదరి. అతడు మెల్‌బోర్న్ స్టార్స్‌పై కేవలం 16 బంతుల్లోనే 32 పరుగులు చేసి హరీస్ రౌఫ్ లాంటి ఫాస్ట్ బౌలర్‌కు చుక్కలు చూపించాడు. కుటుంబసభ్యులతో సెలవులకు ఆస్ట్రేలియా వచ్చిన నిఖిల్ చౌదరికి.. అనుకోని అదృష్టం తలుపు తట్టింది. స్థానికంగా కొరియర్ బాయ్‌గా విధులు నిర్వర్తిస్తూ.. నార్తర్న్ సబర్బ్స్ కోసం క్లబ్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. అతడి ప్రతిభ మాజీ ఆస్ట్రేలియన్ క్రికెటర్ జేమ్స్ హెూప్స్ దృష్టిలో పడింది. తద్వారా హెూబర్ట్ హరికేన్స్‌లో బీబీఎల్ కాంట్రాక్ట్ దక్కింది. హర్భజన్ సింగ్, యువరాజ్ సింగ్ వంటి దిగ్గజాలతో కలిసి పంజాబ్ జట్టులో ఆడి.. క్రికెట్‌లో మెలుకువలు నేర్చుకున్నాడు నిఖిల్ చౌదరి. అతడు ఐపీఎల్‌లో స్థానం దక్కించుకోలేకపోయినా.. బీబీఎల్‌లో మాత్రం హెూబర్ట్ హరికేన్స్ జట్టుకు కీలక జట్టు సభ్యుడిగా మారాడు.



# కేప్‌టౌన్‌లో... అంత ఈజీ కాదు

రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా టీమిండియా నేటి నుంచి (జనవరి 3) సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్ కేప్‌టౌన్‌లోని న్యూల్యాండ్స్ మైదానం వేదికగా జరుగనుంది. ఈ పిచ్‌పై భారత్‌కు చెప్పుకోదగ్గ ట్రాక్ రికార్డు లేకపోవడంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అసలే తొలి టెస్ట్‌లో ఓడిపోయి సిరీస్ కోల్పోయే ప్రమాదంలో ఉన్న టీమిండియా ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి పరువు దక్కించుకోవాలని పట్టుదలగా ఉంది. అయితే న్యూల్యాండ్స్‌లో టీమిండియా ట్రాక్ రికార్డు ప్రస్తుతం అందరినీ కలవరపెడుతుంది. ఈ మైదానంలో భారత్ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఇక్కడ ఇరు జట్ల మధ్య మొత్తం ఆరు మ్యాచ్‌లు జరగగా.. నాలుగింట గెలిచిన సౌతాఫ్రికా, రెండింటిని డ్రా చేసుకుంది. ఇరు జట్ల మధ్య చివరిసారిగా (2022, జనవరి 11-14) ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు టీమిండియాను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. 1993, 2011లో జరిగిన మ్యాచ్‌లు డ్రా కాగా.. 1997, 2007, 2018, 2022 సిరీస్‌ల్లో ఇక్కడ జరిగిన మ్యాచ్‌లను సౌతాఫ్రికా గెలిచింది. న్యూల్యాండ్స్ పిచ్ ఆనవాయితీగా పేసర్లకు స్వర్గధామంగా ఉంటూ వస్తుంది. ఇక్కడ బ్యాటింగ్ చేసేందుకు దిగ్గజాలు సైతం వణికిపోతారు. ఈ మైదానంలో ఇప్పటివరకు కేవలం నలుగురు భారత క్రికెటర్లు మాత్రమే సెంచరీలు చేయగలిగారు. సచిన్ టెండూల్కర్ రెండుసార్లు.. మొహమ్మద్ అజారుద్దీన్, వసీం జాఫర్, రిషబ్ పంత్ తలో సారి న్యూల్యాండ్స్ పిచ్‌పై సెంచరీ మార్కును తాకారు. ఇక్కడ టీమిండియా అత్యధిక స్కోర్ 414గా ఉంది. 2007 సిరీస్‌లో భారత్ ఈ స్కోర్‌ను చేసింది. ఈ పిచ్‌పై టీమిండియా తరఫున అత్యధిక పరుగులు చేసిన రికార్డు సచిన్ పేరిట ఉంది. సచిన్ ఇక్కడ నాలుగు మ్యాచ్‌ల్లో ఏడు ఇన్నింగ్స్‌లు ఆడి 489 పరుగులు చేశాడు. ఇక్కడ భారత్ తరఫున అత్యధిక స్కోర్ (169) కూడా సచిన్ పేరిటే ఉంది. కాగా, ప్రస్తుత సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా ఇన్నింగ్స? 32 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్న విషయం తెలిసిందే.

# త్వరలోనే తిరిగి మైదానంలోకి హార్దిక్ పాండ్యా

తన అభిమానులకు అదిరిపోయే శుభవార్త అందించాడు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా! తన గాయంపై అప్‌డేట్ అందిస్తూ వీడియోతో ముందుకు వచ్చాడు. రోజురోజుకీ పురోగతి సాధిస్తున్నానని.. త్వరలోనే తిరిగి మైదానంలో అడుగుపెడతాననే సంకేతాలు ఇచ్చాడు. కాగా వన్డే వరల్డ్‌కప్-2023లో భాగంగా బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా హార్దిక్ పాండ్యా గాయపడిన విషయం తెలిసిందే. పుణె వేదికగా జరిగిన నాటి మ్యాచ్‌లో తన బౌలింగ్‌లో బ్యాటర్ ఇచ్చిన క్యాచ్‌ను అందుకునే క్రమంలో పట్టుతప్పి పడిపోయిన పాండ్యా కాలు మెలిక పడింది. ఈ నేపథ్యంలో అతడి చీలమండకు గాయం కాగా.. ఈ ఐసీసీ టోర్నీ మొత్తానికి అతడు దూరమయ్యాడు. ఈ క్రమంలో సౌతాఫ్రికాతో పరిమిత ఓవర్ల సిరీస్ నాటికి పాండ్యా అందుబాటులోకి వస్తాడని భావించగా.. గాయం తీవ్రత దృష్ట్యా అతడు ఆటకు దూరంగానే ఉండిపోయాడు. అయితే, జనవరిలో అఫ్గనిస్తాన్‌తో టీ20 సిరీస్ సమయానికైనా హార్దిక్ మైదానంలో దిగుతాడనుకుంటే.. అతడు ఇంకా కోలుకోలేదనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మంగళవారం జిమ్ వీడియో షేర్ చేసిన పాండ్యా.. ఫిట్‌నెస్‌పరంగా రోజురోజుకీ మెరుగవుతున్నట్లు తెలిపాడు. త్వరలోనే రీఎంట్రీ ఇస్తానని వెల్లడించాడు. ఈ దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2024 వేలానికి ముందు టీమిండియా భావి కెప్టెన్ హార్దిక్ పాండ్యా గుజరాత్ టైటాన్స్‌కు షాకిచ్చిన విషయం తెలిసిందే. భారీ మొత్తానికి ట్రేడ్ అయి తిరిగి ముంబై ఇండియన్స్ గూటికి చేరిన ఈ బరోడా క్రికెటర్.. ఏకంగా ఆ జట్టు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. టీమిండియా సారథి రోహిత్ శర్మ స్థానంలో ముంబై జట్టు పగ్గాలు చేపట్టాడు. అయితే, గాయం నుంచి పూర్తిగా కోలుకుని ఫిట్‌నెస్ సాధించకపోతే మాత్రం హార్దిక్ పాండ్యా ఐపీఎల్-2024 ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యే సూచనలు ఉన్నాయి.





# సెగ పుట్టిస్తున్న అందాల అరియానా!

అందాలు ఆరబోస్తేనే..సినిమాకు అందం..అవకాశాలు సొంతం..చాలామంది ఇదే సూత్రాన్ని పాటించి సినీ పరిశ్రమలో అడుగుపెట్టి సక్సెస్ అవుతుంటారు.వివాదస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పక్కన ఏ అమ్మాయి కనిపించినా పాపురల్ కావడం మాత్రం ఖాయం. అలా పాపులర్ అయిన అమ్మాయిలో అరియానా గ్లోరి ఒకరు. యూట్యూబ్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆమె ఆర్‌జీవీని హాట్‌హాట్‌గా ఇంటర్వ్యూ చేసి మరింత పాపులారిటీ తెచ్చుకుంది. ఆ క్రేజ్‌తో బిగ్ బాస్‌లో ఛాన్స్ కొట్టేసి ఇంకాస్త జనాల్లో గుర్తింపు పొందింది. అంతే కాదు సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసే హాట్ హాట్ ఫొటోలు కూడా యూతలో క్రేజ్ తీసుకొచ్చాయి. ఈ మధ్యన బీచ్‌లో బికినీ ధరించి పెట్టిన ఫొటోలు ఎంతగా వైరల్ అయ్యాయో తెలిసిందే. తాజాగా మరోసారి విజృంభించి అందాలు ఆరబోసింది అరియానా. తాజాగా పోస్ట్ చేసిన ఫొటోలతో సోషల్ మీడియాలో రచ్చరచ్చ చేస్తుంది. ఇదంతా సినిమాల్లో అవకాశాల కోసమే అని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే విమర్శలు ఎన్ని వచ్చినా అరియానా మాత్రం తగ్గట్లేదు. రోజు రోజుకు గ్లామర్ డోస్ పెంచుతుంది.. వెండితెరపై రాణించాలనే కోరికతో తరచూ అందాల ఆరబోతతో యువతకు నిద్ర లేకుండా చేస్తోంది. తన సొగసుతో మేకర్స్ చూపు తనవైపు తిప్పుకొనేందుకు ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ఎంజాయ్ చేస్తున్న ఈ అమ్మడు ఓ స్విమ్మింగ్‌పూల్ పక్కన టూ పీస్ డ్రెస్‌తో కెమెరాకు ఫోజ్ ఇచ్చింది. అందాలను చూపిస్తూ అందాల ఆరబోతలో తగ్గేదేలే అంటూ హాట్‌హాట్‌గా ఉన్న ఆ ఫొటోలను ఇనస్టాలో షేర్ చేసింది. ఆ ఫొటోలు చూసిన యువత ఫిదా అవుతున్నారు. ఈ హాట్ గర్ల్ అరియానా ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# జపాన్ భూకంపం కలచివేసింది

### అక్కడ దేవర షూట్ పూర్తి చేసుకున్న ఎన్టీఆర్



జపాన్‌లో సంభవించిన వరుస భూకంపాల ఘటనపై యంగ్ టైగర్ ఎన్టీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్త ఏడాదికి ప్రజలందరూ స్వాగతం పలుకుతున్న వేళ జపాన్ ప్రజలు గుండెల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. జపాన్‌లో షూటింగ్ ముగించుకొని సోమవారం రాత్రి తారక్ హైదరాబాద్ చేరుకున్నారు. వారం రోజులపాటు అక్కడ 'దేవర' చిత్రీకరణలో పాల్గొన్నారు. ఈ సినిమా చిత్రీకరించిన ప్రాంతంలో భూకంపం రావడం తన హృదయాన్ని కలచివేసిందని.. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు త్వరగా కోలుకోవాలని తారక్ ట్వీట్ చేశారు. "జపాన్ నుంచి ఇవాళే ఇంటికి వచ్చాను. అక్కడ భూకంపం గురించి తెలిసి షాక్ అయ్యాను. గత వారం అంతా అక్కడే ఉన్నాను. భూకంపం బారిన పడిన ప్రజల గురించి తలచుకుంటే గుండె తరుక్కుపోతోంది. వాళ్ళు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. జపాన్ ప్రజలందరూ ధైర్యంగా ఉండండి' అని ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. సోమ వారం జపానలో దాదాపు 21 సార్లు భూమి కంపించడంతో పశ్చిమ ప్రాంతం అస్తవ్యస్తం అయింది. ఆరుగురు మృతి చెందగా.. పలువురు గాయపడినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం తారక్ దేవర చిత్రంతో బిజీగా ఉన్నారు. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తోంది. కొరటాల శివ దర్శకుడు. ఏప్రిల్ 5న ఈ చిత్రం విడుదల కానుంది.

# ఏడేళ్ల జర్నీలో అన్నీ విజయాలే

### సినీ ప్రవేశం ఆనందంగా ఉందన్న రష్మిక


పాత్ర ఏదైనా..పరకాయ ప్రవేశం చేయడం..పక్కింటి అమ్మాయిలా మెప్పించడం ఆమె నైజం. అందుకే అతి తక్కువ సమయంలో నేషనల్ క్రష్‌గా అందరి మదిలో నిలిచిపోయింది రష్మిక మందన్నా. కన్నడ 'కిరాక్ పార్టీ'తో హీరోయిన్ గా కెరీర్ మొదలుపెట్టిన రష్మిక 'ఛలో' సినిమాతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. తెలుగింట అతి తక్కువ సమయంలో స్టార్ హీరోల సరసన అవకాశాలు దక్కించుకుంది. చక్కని విజయాలు అందుకుంది. 'పుష్ప' చిత్రం సక్సెస్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది. ప్రస్తుతం తెలుగులో అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఉంది. ఇటీవల 'యానిమాల్'తో బాక్సాఫీసు వద్ద భారీ విజయాన్ని అందు కుంది. రష్మిక సినీరంగంలోకి అడుగుపెట్టి ఏడేళ్లను విజయవంతంగా పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా తన సంతోషాన్ని అభిమానులతో పంచుకుంది. 'నా ఈ సినీప్రయాణంలో కొన్నిసార్లు వెనక్కితిరిగి చూసుకుంటే.. ఇదంతా ఎలా, ఎప్పుడు, ఎందుకు జరిగిందనిపిస్తోంది. సినిమా రంగంలోకి రావడం ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ జీవితం కోసమే ఎన్నో కలలు కన్నాను. మంచి జీవితం కోసం పరుగులు తీస్తూనే ఉన్నాను. కానీ, సరైన వ్యక్తులు తోడుగా ఉండటం వల్ల ఆలోచించి అడుగులు వేయగలుగు తున్నాను. కలలు కంటూ పెరిగిన నేను సంతోషంగా, ప్రశాంతంగా ఉన్నాను. ఇలా లిటిల్ గర్ల్ తన కలల కోసం ఎదిగింది' అంటూ ఇనస్టాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం 'పుష్ప2', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'ఛావా', 'రెయిన్‌బో' చిత్రాల్లో నటిస్తోంది రష్మిక.



# చెట్టాపట్టాలేసుకుంటున్న సిద్దార్థ్, అదితి రావు

### వెకేషన్ ట్రిప్ ఫోటోలతో నెట్టింట చర్చ

సిద్దార్థ్, అదితి రావు హైదరి మధ్య కుచ్ కుచ్ హోతా హై అని ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. వీరిద్దరూ కలిసి అజయ్ భూపతి దర్శకత్వంలో 'మహా సముద్రం' చిత్రంలో నటించారు. అప్పుడే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించిందని ప్రచారం నడుస్తోంది. ఓ సందర్భంలో అలాంటిది ఏమీ లేదంటూ సెలవిచ్చారు. కానీ తరచూ పార్టీలకు, షికార్లకు వెళ్తూనే కనిపించారు. హిట్ పాటలకు రీల్స్ కూడా చేశారు. ఇద్దరూ కలిసి ఎన్నోసార్లు కెమెరాకు చిక్కారు. తాజాగా మరోసారి ఈ జంట వార్తల్లో నిలిచారు. తాజాగా అదితీరావు హైదరీ సిద్దార్థ్‌తో ఉన్న ఫొటోను షేర్ చేసి 'హ్యాపీ బ్లెస్డ్ గ్రేట్‌ఫుల్' అని పోస్ట్ చేసింది. 'మ్యాజిక్ చేయాలంటే.. ఆనందం, ప్రేమ, నవ్వులు, ఇంద్రధనస్సు..ఉండాలి. ఇవన్నీ నీతోనే సాధ్యం అనే అర్థం వచ్చేలా ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనిని చూసిన నెటిజన్లు ఇద్దరి మధ్య ఉన్న లవ్‌స్టోరీని అఫీషియల్‌గా చెప్పారనే ఊహల్లో ఉన్నారు. ఇంతకీ సిద్దార్థ్, అదితీల మధ్యనున్న ప్రేమకు ఇది అఫీషియల్ అనౌన్స్ మెంట్ అనుకోవచ్చా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో సిద్దార్థ్‌తో డేటింగ్‌పై ప్రశ్న ఎదురైంది. దీనిపై ఆమె స్పందిస్తూ అలాంటిడి ఏమన్నా ఉంటే నేనే చెప్తానంటూ మాట దాటవేసింది. అయినా నేనేం చెప్పినా చివరకు మీకు నచ్చినట్లుగానే ఊహించుకుంటారుగా అని కౌంటర్ కూడా వేసింది. బొమ్మరిల్లు హీరోగా తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్రవేసుకున్న సిద్దార్థ్ 2023లో చిన్నా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. సమ్మోహనం,




మహాసముద్రం, వీ సినిమాలతో అందరికీ హాయ్ చెప్పింది అదితీరావ్ హైదరి. ఈ హైదరాబాదీ ముద్దుగుమ్మ సిద్దార్థ్‌తో కలిసి చక్కర్లు కొడుతూ.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తన బాయ్ ఫ్రెండ్ సిద్దార్థ్‌తో కలిసి న్యూ ఇయర్ వెకేషన్ ట్రిప్ వేసింది. ఇంతకీ ఈ ఇద్దరు ఎక్కడికెళ్లారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ లో ఉండగా.. ఈ ఫొటోలు మాత్రం నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. మొత్తానికి ఈ క్రేజీ యాక్టర్లు 2024 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తమ రిలేషన్‌షిప్‌ను ఇలా అధికారికంగా ఫైనల్ చేశారంటూ ఇప్పుడు నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్.